Mulugu.com
Vydic Astrology - Vastu - Homa Services
vydic astro

శ్రీ తొట్లవల్లూరు స్వయంభూ శ్రీ భ్రమరాంబ సమేత
చెన్న మల్లికార్జున స్వామివార్ల దివ్య ఆశీస్సులతో

# 2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సర 2026

# శ్రీ సోమేశ్వర పంచాంగము



పంచాంగ కర్త :- బ్రహ్మశ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారు

శ్రీ గురుభ్యోనమః

శివాయ గురవే నమః

# పరిచయం

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ కామేశ్వరీ దేవ్యై నమః

**మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆప్తులకు నా నమస్సుమాంజలి !!**

మా ముత్తాత గారైన బ్రహ్మశ్రీ కొడుకుల అప్పల నరసయ్య గారు (శ్రీ రాజరాజేశ్వరి ఉపాసకులు). మా తాతగారైన బ్రహ్మశ్రీ కొడుకుల సోమేశ్వర శర్మగారి పరంపరని కొనసాగించడానికి మా గురుదేవుల ఆశీస్సులతో 14 సంవత్సరాలకు పైగా జ్యోతిష్య విద్యని అభ్యసించే అవకాశం కలిగి, ఎంతో మంది జ్యోతిష్య శాస్త్ర గురువుల సాంగత్యం లభించడం, నా పూర్వీకుల ఆశీస్సుల ఫలితం. ఏదైన ఒక శాస్త్ర అధ్యయనానికి గానీ, పరిశోధనకు గానీ మనం చాలా సమయం వెచ్చిస్తే తప్పా ఆ శాస్త్రంలో మనం ప్రావీణ్యత సంపాదించలేము. పదిమంది అభిమానాన్ని పొందలేము. సంస్కృతంలో జ్యోతిషం అంటే కాంతి యొక్క శాస్త్రము అని అర్థం. కనిపించని భవిష్యత్తు యొక్క చీకటి గూళ్ళపై ఇది కాంతి వెదజల్లుతుంది. ఒక మనిషి యొక్క జరుగబోవు సంఘటనలు, దేశాలకు, చక్రవర్తులకు, యుద్ధాలకు, విప్లవాలకు ఇంకా ఇతర భౌగోలిక దృగ్విషియాలకు సంబంధించి భవిష్యత్తు చెప్పటానికి జ్యోతిష్య శాస్త్రం ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుంది. వజ్రం లాంటి స్వచ్ఛమైన సిద్ధాంత, సంహిత, హెూర, ఫలిత సంబంధమైన అంశాలపై ఆధారపడి జ్యోతిషం ఈ విషయాలను తెలియజేస్తుంది. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దివ్య ఆశీస్సులతో నేను చెప్తున్న జ్యోతిష్య ఫలితాలు నిజమై దేశ విదేశాల నుండి తమ జాతక విశ్లేషణల కోసం సంప్రదించి, సత్ఫలితాలను పొంది వారి వారి సమస్యల నుండి బయటపడి వారు అందిస్తున్న అభినందనలన్నీ ఆ స్వామి వారి ఆశీస్సులుగా భావిస్తున్నాను. నిజమైన, ఫలితాలన్నీ స్వామివారి దయ, కృపాకటాక్షంగా భావిస్తూ. తప్పిన ఫలితాలన్నీ నా అనుభవలేమిగా భావిస్తున్నాను. నా పరిజ్ఞానం సహకరించినంత వరకు, ఆ స్వామి ఆశీస్సులతో యూట్యూబ్ ఛానెల్ ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా అందిస్తున్న దిన, వార, సంవత్సర ఫలాలను, వాటిని మీరు ఆదరిస్తూ, ఆశీర్వదిస్తున్నందుకు మీకు సర్వదా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

మీ అందరి కోసం జగద్గురువుల ఆశీస్సులతో, మా గురువుగారి దివ్య ఆశీస్సులతో, శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం మీకు అందిస్తున్నాను.

**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మీకు అన్ని విధాలుగా లాభాలు చేకూర్చాలని, మీకు అనుకూలంగా ఉండాలని ఆ పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.**

మీ

**కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి.**

# 2024-2025 సంవత్సరంలో సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి ఫలించిన జ్యోసాలు

- శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం కోసం గంటల తరబడి ఎదురుచూపులు తప్పవు (ట్రాఫిక్ జామ్).
- బంగారం ధర పెరుగుతుంది.
- వెండి ధరలు కొండెక్కి కూర్చుంటాయి.
- వెండి ధర లక్ష పైకి చేరినా ఆశ్చర్యం లేదు.
- జంట నగరాల చుట్టూ రియల్ బూమ్.
- ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉంటాయి.
- అడవులలో తవ్వకాలు సంచలనం.
- హైదరాబాద్ పరిసరాలలో రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది.
- సినీ రంగానికి మంచిరోజులు
- బాలీవుడ్ కంటే టాలీవుడ్‌కి మంచి పేరు ప్రఖ్యాతలు.
- చిన్న సినిమాలకు మంచి ఆదరణ.
- ప్రొడ్యూసర్స్ చిన్న సినిమాలకు మక్కువ చూపిస్తారు.
- నూనెల ధరలు పెరుగుతాయి.
- బిట్ కాయిన్ బలం పుంజుకుంటుంది.
- క్రికెటర్ యసశ్వీ జెస్వాల్ రాణిస్తారు. రికార్డుల మీద కన్ను.
- ఇస్రో విజయాల పరంపర కొనసాగిస్తుంది.
- మహిళా క్రికెట్ జట్టు ఆటతీరు బాగుంటుంది (భారత్).
- సెల్‌ఫోన్ వ్యసనానికి చిన్నా, పెద్దా తేడా ఉండదు. అదిలేనిదే జీవితం లేదన్నట్టు.
- క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, జడేజా, రింకు సింగ్ రాణిస్తారు.
- ఢిల్లీలోనే కాదు హైదరాబాద్ గల్లీల్లో కూడా ట్రాఫిక్ జామ్.- కాలుష్యం రికార్డు సృష్టిస్తుంది.
- సైబర్ మోసాలు సెలబ్రెటీలను సైతం వదలవు(మోసం చేస్తాయి).
- ఇండియా క్రికెట్ టీమ్‌లో కప్పుల 'కళ'.
- విమాన ప్రమాదాలు మనసుకి తీవ్ర గాయం చేస్తాయి.
- సౌత్ ఆఫ్రికా క్రికెట్ టీం పరువు పోగొట్టుకుంటుంది (దురదృష్టం వెంటాడుతుంది).

